**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

**తేది : 06.08.2015**
**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో కృష్ణా నదిపైగల వివిధ ప్రాజెక్టులలో నీటి నిల్వలు డెడ్‌స్టోరేజీకి పడిపోయాయని, సాగుకు నీరు ఇవ్వలేమని కృష్ణా నదీ జలాల బోర్డు తాజాగా తేల్చి చెప్పింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు మాసాలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు సాగునీటి సరఫరా విషయంలో స్పష్టమైన నిర్ణయం ప్రకటించలేదు. ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికవైపు దృష్టి సారించలేదు.

గత పంటల కాలం ముగియగానే నీటి వినియోగాన్ని ఆపకుండా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని వినియోగించాయి. బొగ్గు, సహజవాయువు వంటివాటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకొనే అవకాశం ఉన్నప్పటికీ ముందస్తు సాగునీటి అవసరాలను గమనంలోకి తీసుకోకుండా నీటిని వినియోగించటం ప్రస్తుత పరిస్థితికి ఒక కారణమైంది. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికే పులిచింతల పూర్తి అయినప్పటికీ ముంపు గ్రామాలలో పునరావాస ప్రక్రియ పూర్తిచేయలేని అసమర్ధత వల్ల పులిచింతలలో తగినంత నీటిని నిల్వవుంచుకోలేనటువంటి దుస్థితి ఏర్పడింది. పునరావాస, పునర్నిర్మాణం (ఆర్&ఆర్)కోసం రూ.250కోట్లు అవసరం కాగా బడ్జెట్‌లో కేవలం రూ.120కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం. ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజల పునరావాస, పునర్నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు, పునరావాస కాలనీల్లో రోడ్లు, మంచినీరు, పాఠశాలల వంటి మౌలిక సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాటు చేయాలి. అప్పుడు మాత్రమే బాధిత ప్రజలు పాత ఆవాసాలను ఖాళీ చేయగలరు. రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలను చేపట్టి పులిచింతల రిజర్వాయర్‌లో పూర్తి సామర్థ్యంలో నీరు నిలిపేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

కృష్ణాడెల్టా సైతం విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటుంది. ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్లనే ఈ దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్దం చేయకపోవటం సరికాదు. వెంటనే కృష్ణా డెల్టా పరిధిలో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను రూపొందించాలని, రైతులు, కౌలుదార్లకు విత్తనాలు, ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి